**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



# భవిత

నేను 8-11-1962, మధ్నాహ్నం 2 గం॥లకు కాకినాడలో జన్మించాను. నా దగ్గర నగలు నిల్వ వుండటం లేదు. మంచి స్థితి నాకు ఎప్పుడు కలుగుతుంది ?

- వెంకటసుబ్బారావు, విశాఖపట్నం

మీది పుర్వాభాద్ర 4వ పాదం, మీన రాశి, కుంభలగ్నం శుక్ర దశలో రవి అంతర్దశ 2011 జులైదాక, మరల 2011 నవంబర్ నుంచి 2 1/2 సంవత్సరాలు అష్టమి శని వస్తున్నది. ఆ తర్వాతే మంచి స్థితి, ఈ లోగా పచ్చ, నీలం కలిపి కుడి చేతి మధ్యవేలికి ధరించి అగ్నేయ గండం లేకుండా చూడటం అవసరం.

★★★

నేను 30.03.68న రాత్రి 2.30 ని॥లకు అశ్వని నక్షత్రంలో పుట్టాను. మా నాన్న గారికి ఆయన పిత్రార్జితం ఒక ఇల్లుంది. ఆయనకు ఇల్లు అమ్మే యోగం వుందా? పేచీలు లేకుండా?

- సీతారామ్, విజయవాడ

మీ జాతక రీత్యా మా నాన్నగారి పిత్రార్జిత ఇల్లు 2012 మే దాకా పేచీలు లేకుండా అమ్మే యోగం లేదు. చాలా రకాలైన ఇబ్బందులు వుంటాయి. చాలా చాల జాగ్రత్తలు పాటించి 2012 మే దాటాకనే అమ్మటం మంచిది.

★★★

నేను 22-08-90 (అంచనా) ఉదయం 9.45 ని॥లకు పుట్టాను. నాకు "9" కావల్సిన సంఖ్య! మేడమ్! నా జీవితంలో ఇప్పటికే స్థిరత్వం లేదు. ఫలితం శూన్యం! 2008 ఏప్రిల్‌లో వివాహం జరిగింది. సంపాదన లేదు ఆర్థిక ఇబ్బందులు, నాకు సరియైన పరిష్కారాలు చెప్పండి?

- పొట్నూరు పైడిరాజు, శృంగవరపుకోట

దాదాపు ఇంకా రెండు సంవత్సరాలు అలాగే వుంటుంది.

1. మీరు ఉండే ఇంటి దిక్కు సరిచూచుకోవాలి. (దక్షిణం, నైఋతి, ఇబ్బంది)
2. పగడం, గికుధికలుంటే తీసెయ్యండి.
3. ప్రతి మంగళవారం దుర్గాదేవి గుడికి వెళ్ళండి
4. పుష్యంగం ధరించుట మేలు
5. భార్య జాతకం ఒకసారి చూపించుకొని తగిన వృత్తి ఎంచుకోవడం మంచిది.

★★★

నేను 5-12-1987, 12-55 (అర్ధరాత్రి) పుట్టాను. నా ఆరోగ్యం బాగుండుట లేదు. పరిష్కారాలు చెప్పండి. నాది వృషభరాశి, మృగశిర నక్షత్రం.

- మౌనిక, భద్రాచలం

అమ్మా! నీకు నడుస్తున్న దశ, అంతర్దశలు బాగాలేవు. దాదాపు 2014 దాకా కొన్ని ఇబ్బందులు తప్పవు. దాన్ని అధిగమించటానికి నువ్వు..

1. ఈశాన్య దోషం లేకుండా చూసుకోవాలి.
2. ప్రతి గురువారం దేవాలయానికి వెళ్ళాలి.
3. డైమండ్ ఎడమ చేతి మధ్య వ్రేలికి ధరించాలి.
4. శని, గురు, రాహువులకి జపం చేయించాలి.
5. ఈశాన్య గుమ్మం పనికిరాదు
6. గురు చరిత్ర పారాయణ చేయాలి
7. నైరుతి ఏ ఎంట్రన్స్ వుండరాదు
8. కనకపుష్యరాగం చేతికి వుంటే తీసెయ్యి.

★★★

నేను 01-07-1995 సాయంత్రం పుట్టాను. నాది వృశ్చికరాశి, అనురాధ నక్షత్రం. దయచేసి నా ఆరోగ్యం గురించి చెప్పండి.

- నరేష్‌నాయక్, బాలానగర్

బాబు! నీవు నవంబర్ 2011 నుంచి అర్థాష్టకు శని ప్రారంభం. నీ నక్షత్రం ఆశ్రేష, నీకు వృశ్చికలగ్నం నడిచే దశ. దీనికి దశ 2014 దాకా అంతర్దశ శక్రుదే! శుక్రుదు అష్టమ స్థితి వలన నేకు అరోగ్యం కొంచెం ఇబ్బంది కరంగా వుంటుంది.

1. వాయువ్య దోషం లేకుండా రెండు చేతికి నీలం, ముత్యం లేకుండా వుండాలి
2. రూబీ వెల్లుకి (3 సోమవారం శివాలయం దర్శనం మంచిది)

★★★

నేను 29-05-1994, సాయంత్రం 7-10 ని॥లకు పుట్టాను. ఇంటర్ తర్వాత ఏం చేస్తే బాగుంటుంది ? సలహా ఇవ్వండి.

- ఎన్. హారిక, వరంగల్

నీది పునర్వసు నక్షత్రం, కర్కాటక రాశి, మేష లగ్నం ప్రస్తుతం శని దశ, 'శని' లాభంతో వున్న నీ జాతాకానికి సరిపడదు. పైగా 2011 నవంబర్ నుంచి అర్ధాష్టమ శని ప్రారంభం! దాని నీ చదువులో అటంకాలు ఏర్పడే సూచన క్రింది వీను వృత్తివిద్యా కోర్సులు చేస్తే మంచిది.

పరిహారాలు:

1. కుడి చేతి వుంగరం వేలికి 'రూబీ' ధరించాలి.
2. ప్రతి శనివారం దేవాలయ సందర్శన 2014 నవంబర్ దాకా క్రమం తప్పకుండ (వీలైతే)
3. 'పశ్చిమ ముఖం' ఇల్లు పనికి రాదు
4. శనికి, గురునికి జపం చేయించుకో

★★★

నేను 15-07-1985 సాయంత్రం 6-55 ని॥లకు పుట్టాను. నాకు గవర్నమెంట్ జాబ్ వస్తుందా? సరిపడే రత్నాన్ని చెప్పండి

- బొడ్డు మహేందర్, చెన్నూర్

మీది మృగశిర, మిథునరాశి మకరలగ్నం. ప్రస్తుతం నవంబర్ దాకా అర్థాష్టమ శని, నడిచేదశ గురులో శని అంతర్దశ. మీకు స్థానచలనం, ఉద్యోగ మార్పు సూచనలున్నాయి. గవర్నమెంట్ వచ్చే అవకాశం కూడా బలంగా వుంది. బాగా ప్రయత్నించాలి.

1. డైమండ్ 11 సెంట్స్ ఎడమ చేతి మధ్య వ్రేలికి ధరించాలి.
2. 'దక్షిణం' ముఖం లేకుండా ఇల్లు (అద్దె అయిన) మంచిది.

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................. పుట్టిన తేదీ : .............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : .............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com